## ఖమ్మం ఖిల్లా ను మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

### మంత్రి తుమ్మల





2 లో..

నవ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 22, ఫిబ్రవరి 2024




# ఇసుకాసురులు

- ఇసుక మార్గం ఇష్టారాజ్యం
- వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా తోలుతున్న వైనం
- అక్రమార్కులకు కాసులవర్షం
- చలాన్లే లేకుండా యథేచ్ఛగా కొనసాగుతున్న రవాణా
- చోద్యం చూస్తున్న మూడు శాఖల అధికారులు



2 లో..

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండలంలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నది.మండల పరిదిలోని గంధసిరి, పెద్దమండ మున్నేరు గ్రామాలనుండి జోరుగా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఆపేదవరు అన్నట్లు అక్రమ తోలకాలు జరుపుతున్నారు.మిట్ట మధ్యాహ్నం రాత్రింబవళ్లు అక్రమంగా ఇసుక మాఫియా రెచ్చిపోతున్నది.

# క్యా సీన్ హై

- వదిలిన మద్యం కిక్? దాడులు నిర్వహించిన
- ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కూత వేటు దూరంలో ఉన్న అధికారులకు తెలియని సమాచారం
- శబరి వైన్స్ సీజ్




2 లో..



**వైరా సూర్య మేజర్ న్యూస్:-** అవునండి! మీరు విన్నది,చదివింది నిజమే. ఎట్టకేలకు మద్యం దుకాణాలపై అధికారులు దాడులు నిర్వహించారు.చర్యలకు ఒక అడుగు ముందుకు వేశారు. వివరాల్లోకెళ్తే మున్సిపాలిటీ పరిధిలోని మద్యం దుకాణాలపై బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు చెందిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



2 లో..

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (21) :** కల్లూరు మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన స్వర్గీయ గొర్రెపాటి రాదయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ల కు మహిళలు, గ్రామస్తులు ఆమెకు పెద్ద యెత్తున ఘన స్వాగతం పలికారు.

## ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైంది






2 లో..

# అధికారుల నిర్లక్ష్యం

## ఒరిగిన స్తంభాలు -పొంచి ఉన్న ప్రమాదం



రైతు

2 లో..

## బాణాపురంలో వీధిలైటు వెలిగింది



2 లో..

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండల పరిధిలో బాణాపురం గ్రామపంచాయతీ ఓవీధిలో వీధిలైట్ వెలిగింది. గ్రామంలోని ఆర్మీ జవాన్ కిషోర్ ఇల్లు ఊరు చివర ఉండటంతో పిల్లలు బయటకు రావాలంటే వీధిలైటు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.

# ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైంది





## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం సూర్య బ్యూరో..ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా బుధవారం రామగుండం, వికారాబాద్,నారయణపేట్ జిల్లాల నుండి ఖమ్మం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రానికి చేరుకున్న193 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీసు యూనిఫాం సమాజంపై జవాబుదారీతనం పెంచుతుందన్నారు. శిక్షణ ఆనంతరం రోజువారీ సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో విధినిర్వహణ చేయాల్సి భాధ్యత ఉంటుందన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న మీరందరూ..సమాజం పట్ల



విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలని అన్నారు. నేరాల నియంత్రణ ,టెక్నాలజీ వినియోగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని అన్నారు. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్క ట్రైనీ కానిస్టేబుల్ గుర్తుంచుకోవాలన్నారు.శిక్షణ కాలంలో ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని తొమ్మిది నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరిన సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని అన్నారు.ప్రజల ఆత్మగౌరవం భగం కలగకుండా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో మంచి నడవడిక అలవాటు చేసుకోవాలన్నారు.ఈ శిక్షణ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు, నైపుణ్యత కలిగిన ఫాకల్టీ మంచి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్ , యస్ బి ఏసీపీ ప్రసన్న కుమార్ , ఏఓ అక్తరూనీసాబేగం, ఆర్ ఐ లు తిరుపతి, కామరాజు, శ్రీశైలం, అప్పల నాయుడు, సిఐలు అంజలి, వెంకన్న, ఉదయకుమార్ పాల్గొన్నారు.

# ఇసుకాసురులు



అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే నాధుడే కరువైయ్యాడు. ఎలాంటి అనుమతులు లేకుండా మున్నేరుల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దీంతో ప్రధాన ,న్యాలక్ష్మీ పురం, పండ్రేగుపల్లి, నుండి అక్రమ రవాణాదారిగా చేసుకొని చింతకాని వైపు వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు.అక్రమార్కులు నిత్యం ఇసుకను తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడనుందని మండల ప్రజలు వాపోతున్నారు.పలువురు అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అరకొర దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

# క్యా సీన్ హై

మధిర రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా గల శ్రీనివాస శబరి వైన్స్లో అధిక ధరలకు మద్యం జరుపుతుండటంతో పట్టుకొని షాపు లైసెన్స్ కు సస్పెన్షన్ విధించి, సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక ఎక్సైజ్ సీ.ఐ. మమత, ఎస్సై రతన్ ప్రసాద్ రెడ్డి, సిబ్బందితో కలిసి షాపులు సీజ్ చేశారు.ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నా స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న వైన్ షాపుల గుత్తేదారులు సిండికేట్గా ఏర్పడి వ్యవస్థలోని కొన్ని శాఖల సిబ్బందికి నెలవారీలు అందిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్న విషయం బహిరంగ రహస్యమేఅని మద్యం ప్రియులు అంటున్నారు.ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మద్యం దుకాణంలో అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు రాష్ట్రస్థాయి అధికారులు వచ్చి పట్టుకునే వరకు లోకల్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు మద్యంపై మమతాను రాగాలు చూపించారో ఏమో కానీ అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలియకపోవటం శోచనీయమని మందుబాబులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సిండికేట్ గాళ్ళ కిక్కు వదిలి అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్న మద్యం షాపులపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని మద్యంప్రియులు కోరుతున్నారు.




## ఖమ్మం ఖిల్లా ను మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

**ఖమ్మం సూర్య బ్యూరో ఫిబ్రవరి,21,**

నగరం నడిబోడ్డున ఎళ్ళా చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు డిపిఆర్ రూపొందించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహాకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ, పర్యాటక శాఖ అధికారులతో ఖమ్మం ఫోర్టు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణుల్కైన కన్సల్టెంట్లతో మౌలిక సదుపాయాలు ఖమ్మం ఖిల్లాలో రోప్వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్కోర్టు, మెట్ల రైలింగ్, ల్కైటింగ్, గజిబోస్, సీటింగ్ బేంచీలు, విద్యుత్ సరఫరా కోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి అన్నారు. ఆర్కెయాలజీ అండ్ మ్యూజియం శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఇంజీనర్లు రామకృష్ణ, శ్రీదర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## బాణాపురంలో వీధిలైటు వెలిగింది

ఈ విషయాన్ని పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా పట్టించుకోకపోవడంతో ఈనెల 21న సూర్య నేటి దినపత్రికలో పలుమార్లు వేడుకున్న మాసమస్య కనపడదా అనే వార్త కథనం ప్రచురించిన విషయం విధితమే.ఈన్యూస్ స్పందించిన పంచాయతీ అధికారులు ఆర్మీ జవాన్ ఉన్న ఇంటి చివర విద్యుత్ స్తంభానికి బుధవారం వీధిలైట్లు వేశారు. దీంతో సమస్య పరిష్కారమైంది.



## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

అందులో భాగంగా నాయకులు నడిపల్లి రాజేష్ గృహంలో తేనీటి విందును వారు ఏర్పాటు చేశారు. విందు అనంతరం కబడ్డీ పోటీలను ఆమె ఘనంగా ప్రారంభించారు . వారు ఇరువురు గొర్రెపాటి సేవలను వారు కొనిఆడారు. అటు పిమ్మట వారు మాట్లాడుతూ, పదవులు ఈరోజు ఉంటాము ,రేపు ఉండకపోవచ్చు, కానీ ,ప్రజల్లో మనం చేసే మంచి పని మాత్రమే స్థిర స్థాయిగా నిలిచిపోతుందని, గొర్రెపాటి గ్రామానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కబడ్డీ పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమని క్రీడల్లో గెలుపు , ఓటములు సహజమేనని ,ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహభావంతో పూర్వక మైనటువంటి వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు ముజిం పాష, ఆంజనేయులు ,ఉదయ్ కిరణ్, వీరేంద్ర , జిల్లా ,మండల నాయకులు పసుమర్తి చంద్రరావు, ఏనుగు సత్యంబాబు,గ్రామ నాయకులు పసుమర్తి మోహన్రావు, మాదల గోపాలరావు నడిపల్లి రాజేష్ ,గొర్రెపాటి రఘురాం , కందిబండ శేషగిరిరావు, చిరసాని జమలయ్య, మన్నే చంటి,పప్పుల కృష్ణ, గంతోటి వెంకటేశ్వర్లు , చిరసాని రాము ,షేక్ సోనీ ,కుర్నవల్లి గురవయ్య, మట్టా, అభిమానులు ,నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం

కల్లూరు,ఫిబ్రవరి21( సూర్య న్యూస్):ఎప్పుడు పడిపోతాయో తెలియదు. ప్రమాదం ఎలా సంభవిస్తుందో తెలియక రేయింబవళ్ళు బిక్కుబిక్కు మనుకుంటూనే పొలాల్లోకి రావలసిన పరిస్థితి ఉందని ఒరిగిపోయిన స్తంభాల గురించి బత్తులపల్లి గ్రామంలో రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో రామాలయం సమీపంలో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదంగా మారాయని, విద్యుత్ శాఖ అధికారులకు సంవత్సరం నుండి మొరపెట్టుకుంటున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పొలాలలో, గట్ల పైన విద్యుత్ స్తంభాలు వేయడంతో పూర్తిగా ఒరిగిపోయాయి. చిన్నపాటి గాలిదుమ్ము వస్తే స్తంభాలు పడిపోయే అవకాశాలున్నాయి. ఒకవేళ అదే సమయంలో కరెంటు ఉంటే మరింత ప్రమాదమేనని, పొరపాటున రైతులు కానీ, పశువులు గాని అటువైపు వెళ్ళితే ప్రాణాలకే ప్రమాదమని అన్నారు. ఆ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రైతులు భయాందోళనతోనే వ్యవసాయం చేస్తున్నామని ప్రాణాలు గాలిలో ఎప్పుడు కలిసిపోతాయోనని ప్రాణ భయంతో బ్రతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని భానోత్ రాములు అనే రైతు తెలిపారు. ప్రాణాలు పోయాక పనిచేసిన ప్రయోజనం ఏమి ఉంటుందని, ఇప్పటికే మండలంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని గుర్తు చేశారు.ఆ పరిస్థితి మాకు రాకుండా మమ్మల్ని కాపాడాలని ముందస్తుగానే వేడుకుంటున్నామని తెలిపారు. ప్రమాదాలు జరగక ముందే మండలంలో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోతే ప్రమాదం తప్పదని అక్కడ పరిస్థితులు గోచరిస్తున్నాయి. గాలి దుమ్ములు వస్తే ఆ పరిస్థితి మరింత తీవ్ర స్థాయిలో ఉంటుందని సకాలంలో పటిష్టమైన కాంక్రీట్ తో కూడిన స్తంభాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ప్రజల శ్రేయస్సు కొరకు తక్షణమే స్పందించి పనులు వేగవంతం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిర్యాణము



ది. 14-02-2024 బుధవారం రోజున
మా తండ్రిగారైన
శ్రీ కోనా సుబ్బారావు గారు (Rtd. Teacher)
స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
ది. 22-02-2024 గురువారం నిత్యకర్మ కార్యక్రమము
ది. 23-02-2024 శుక్రవారం దశాహం, దర్భోదకాలు, తిలోదకాలు.
ది. 24-02-2024 శనివారం షోడశం, సపిండీకరణం, మాసికం, ఇష్టబంతి, ఆశీర్వచనం.
మా స్వగృహము, బనిగండ్లపాడు గ్రా॥, ఎర్రుపాలెం మం॥, ఖమ్మం జిల్లా నందు జరుగును. కావున తెలియజేయనైనది.
ఇట్లు, కుమారులు
కోనా సుందరరామయ్య, కోనా శ్రీనివాసరావు, కోనా చంద్రశేఖర్ అడ్వకేట్, ఖమ్మం, కోనా రమేష్.
సెల్: 9640854179
కీ.శే. కోనా సుబ్బారావు గారు (Rtd. Teacher)

# ఆర్మచుర మందుపై రైతులకు అవగాహన




**—మిరప పంటలో ఆర్మచుర తో అధిక దిగుబడి..**

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...మిరప పంటలపై వచ్చే తెగుళ్లను నివారించే ఆర్మచుర మందుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చిన్నగోపతి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేశారు.మండలంలోని చిన్నగోపతి గ్రామంలో గల రైతు మిరప పంటకు ఆర్మచుర మందును పిచకారిచేయటం వల్ల అధిక దిగుబడి రావటంతో గ్రామరైతులు ఆశక్తి చూపుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రముఖ పురుగుమందుల కంపెనీ జీవాగ్రో లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పంట పొలం (తోట) క్షేత్రం వద్ద నిర్వహించిన అవగహంకార్యక్రమంలో పాల్గొన్న రైతులు పిచికారీ చేసిన తోటను పరిశీలించారు.అనంతరం కంపెనీ ప్రతినిధులు జాజ.హరికృష్ణ,రుక్మాంధ రెడ్డి పాల్గొని ఆర్మచుర మందు మిర్చి తోటలకు ఒక ఎకరాకు 240మీ.లీ పిచికారీ చేయటం వల్ల పంటపై ఉన్న తెగుళ్ల నివారించి అధికకొమ్మలు,పూత,పిందా కాయపొడవు బరువైన నాణ్యతగా కాయలు వస్తాయని,దృఢమైన తొడిమాలతో కాచిన కాయలు ఎరుపురంగును ఏమాత్రం తగ్గకుండా తాలు శాతాన్ని గణనీయంగా తగ్గించే శక్తి సామర్థ్యా%శీ% స్వభావం ఆర్మచుర ముందుకి ఉంటుందని తద్వారా అధికదిగుబడి వస్తుందని దానితో పాటు జివాగ్రో కంపెనీ అల్టిమేర్ మందును ఎకరాకు 50మి.లీ మందును పిచకారిచేయటం వల్ల తామర పురుగు,పచ్చపురుగు,లద్దేపురుగును నివారిస్తుందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది రజనీకాంత్,ఫీల్డఫీసర్స్ ప్రభాకర్ రావు,రైతులు పాల్గొన్నారు.



## తిమ్మారావుపేట డబుల్ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### ఎంపీపీ ఆరెం వరలక్ష్మి



**ఏన్కూరుసూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ ఆరెం వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్ల కాలంలో నిర్మించకపోవడం శోచనీయమన్నారు.. అసంపూర్తిగా ఉన్న ఇళ్లలో పిచ్చి మొక్కలు పెరిగి, కుక్కలు మేకలు పందులకు ఆవాసాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తి కాకుండానే రెవెన్యూ అధికారులు లబ్ధిదారుల ఎంపిక చేయటంతో ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. లబ్ధిదారులు అంతా పూరి గుడిసెలు, రేకుల ఇళ్లలో నివసిస్తూ తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్, అధికారుల సమన్వయం లేకపోవడంతోనే జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలోనైనా ఇళ్లను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు ఆరెం రామయ్య, టిడిపి మండల అధ్యక్షుడు కొనుకంచి రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇద్దరూ సేమ్ టూ సేమ్

### సమాజంలో ఆకర్షణగా నిలుస్తున్న ట్విన్స్

### నేడు ప్రపంచ కవలల దినోత్సవం

### 11 సంవత్సరాల క్రితం జన్మించిన వర్షిణి - హర్షిణి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** ప్రపంచ కవలల దినోత్సవం వెనుక ఓ కథ.. పోలెండ్ దేశం లో ట్వాన్స్ బెర్గ్ గ్రామం లో మోజన్, అరఫకల్వాల్స్ కార్న్ అనే ఇద్దరు కవలలు ఉండే వారు.వీరిద్దరూ ఒకే రకమైన వ్యాధితో బాధపడుతూ ఒకే రోజు తుదిశ్వాస విడిచారు. వారి పై అభిమానంతో 1976 ఫిబ్రవరి 22న తొలిసారిగా ఆ దేశస్తులు కవలల దినోత్సవం నిర్వహించారు.అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా కవలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. కవలలు అంటే ఒకే కాన్పులో ఇద్దరు పిల్లలు లేదా అంత కంటే ఎక్కువ పుట్టడం వాళు ఏ ఒక ఆడ, ఒక మగ కావచ్చు.. కవలలు అందరికీ పుట్టరు కావాలనుకుంటే పుట్టరు. అందరూ దంపతులకు ఇది సాధ్యం కాదు,కొందరికే సాధ్యం దంపతులే నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో గోపి.ఉపేందర్ రావు -నాగలక్ష్మి గర్భాన జన్మించిన పిల్లలు వర్షిణి - హర్షిణి" ఇద్దరు కవలలు,కవలల దినోత్సవం సందర్భంగా సూర్య ప్రతినిధి వడ్లమూడి కుటుంబంతో ముచ్చటించిన అప్పుడు తండ్రి గోపి ఉపేందర్ రావు - ఉపేంద్ర మాట్లాడుతూ ధరించే దుస్తులు,వేసుకునే చెప్పులు చివరకు తినే పదార్థాలలో కూడా రాజీపడరు అని వెల్లడించారు.ఒకరిని వదిలి మరొకరు ఉండలేరు.ఏది తిన్నా ఏది కొన్న ఒకే రకమైనవి కొనాల్సిందే.. పొరపాటున మార్చితేస్తే, పెద్ద గొడవే చేస్తారని,ఇద్దరు మంచిగా యాక్టివ్ గా వుంటారనిఅన్నారు.అనంత నగర్ లో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నారని చదువులో క్లాసులో మొదటి స్థానం అని చెప్పారు. మొదటి స్థానం కోసం ఇద్దరు పోటీ పడతారని తెలియజేశారు.మంచి జ్ఞాపక శక్తి,జ్ఞానం కలిగిన పిల్లలని సంతోషం వ్యక్తం చేశా





## యేసయ్య దీవెనల పండగ కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని



**మధిర సూర్య (మేజర్ న్యూస్)**



ఖమ్మం ఎస్.అర్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్లో మంగళవారం పాస్టర్ జ్యోతి రాజు ఆధ్వర్యంలో జరిగే యేసయ్య దీవెనల పండగలు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం సభ్యురాలు మల్లు నందిని విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారిని మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ గారిని దైవ సేవకులు పాస్టర్ జ్యోతిరాజ్ పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సన్మానించిన అనంతరం మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ దివి నుంచి భువికి దిగివచ్చిన పరమాత్ముడు, మనుషులందరి రక్షకుడు, పాపాలను పోగొట్టే పరమ పావనుడు, అదృశ్య దేవుని దృశ్యరూపమైన యేసునాథుడికి భక్తజనం ప్రణమిల్లిందన్నారు,పాపులను రక్షించుటకు ఏసుప్రభు ఈ లోకానికి వచ్చాడని మనందరి పాపాల కోసం ఆయన సిలువపై తన రక్తాన్ని కార్చాడని ఏసుప్రభు ప్రేమ,దయ, కరుణ శాంతి మార్గాల్లో మనమంతా నడవాలని ఆయన కోరుకోవాలని మనమంతా ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడిచి సమాజంలో మంచి నమ్మకమైన క్రైస్తవులుగా జీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్ మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల నాయకులు కిలారు అనిల్ తగరం నాగరాజు గోపి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఇన్ఫెక్షన్ అయిన రాడ్ తొలగించిన డాక్టర్ వరుణ్

### పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖరీదైన శస్త్ర చికిత్స

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వరుణ్ నిరుపేదకు అరుదైన శాస్త్ర చికిత్సను నిర్వహించారు.నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ కు చెందిన పల్లెపు గోపి అనే యువకుడుకి రెండు సంవత్సరాల క్రితం హైదరాబాదులో రోడ్డు ప్రమాదానికి గురై కూడి కాలు విరగటంతో శస్త్రచికిత్స చేసి రాడ్ ను వేశారు. ప్రస్తుతం అతను ఒంటరిగా పెనుబల్లి మండలం వీ.ఎం.బంజర్ గ్రామంలోని హెూటల్ లో పనిచేస్తూ జీవిస్తున్నాడు. గత ఆరు నెలలుగా అతని కుడి కాలుకు వేసిన రాడ్ ఇన్ పెక్షన్ సోకి చీము కారి నొప్పితో బాధపడుతున్నాడు. తాత్కాలికంగా మందులు వాడుతూ ఉపశమనం పొందుతున్నాడు. ఇన్ఫెక్షన్ ఎక్కువై పూర్తిస్థాయిలో నడవలేని స్థితికి చేరుకోవడంతో పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆర్థోఫెడిక్ సర్జన్ డాక్టర్ వరుణ్ ను సంప్రదించాడు. బాధితుడి పరిస్థితిని చూసి డాక్టర్ వరుణ్ వెంటనే ఆపరేషన్ కు కావలసిన పరీక్షలు చేయించి ఆరోగ్య శ్రీ ద్వారా వెంటనే ఆపరేషన్ నిర్వహించి రాడ్ ని తొలిగించి ఇన్ఫెక్షన్ ని తీసి వైద్యం నిర్వహించారు. కొన్ని వేల రూపాయాలు ఖర్చు అయ్యే శస్త్రచికిత్స ను ఉచితంగా నిర్వహించి ప్రభుత్వ ఆస్పత్రిలో అందుతున్న సేవలను ప్రజలకు మరోసారి తెలిసేలా వైద్య సేవలు అందించారు. హెూటల్లో పని చేసుకుని కడుపునింపుకునే తనకు ఆపరేషన్ చేయించుకునే స్థోమత లేదని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ జరగడం తనకు చాలా ఆనందంగా ఉందని ఉచితంగా ఆపరేషన్ జరుగుతుందని ఊహించలేదని వెంటనే స్పందించి శాస్త్ర చికిత్స చేసిన డాక్టర్ వరుణ్ కి, ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.



# ఐపిఎల్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**
ఖమ్మం లో ఫిబ్రవరి 24న జరుగుతున్న ఐఏఎల్ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని మధిర జిల్లా కోర్ట్ లో ఐఏఎల్ నాయకులు గోడ పత్రికను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాఐఏఎల్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి శేషగిరిరావు మాట్లాడుతూ ఈనెల 24న శనివారం ఖమ్మంలోని నూతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పక్కన ఉన్న డి పి ఆర్ సి బిల్డింగ్ లో జిల్లా మహాసభలతో పాటు 75 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ పాత్ర అనే అంశంపై రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి చంద్రకుమార్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాటిల్ వసంత్ హాజరవుతారని ఆయన తెలియజేశారు. అనంతరం జరిగే జిల్లా మహాసభలో ప్రస్తుతం న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయవాదులు అందరూ ఈ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రచార నిర్వహించిన అనంతరం జిల్లా మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కావూరు రమేష్, తేలపోలు వెంకట్రావు, బొజ్జోండ్ల పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరి జనార్దన్,నెల్లూరి రవికుమార్, తూములూరి సుచరిత, జింకల రమేష్, ఐఏఎల్ జిల్లా షేక్ లతీఫ్, మేకల నవీన్ కుమార్, రావి రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట పై ఉద్రిక్తత...!



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
చెరువుమాధారం చెరువు వద్ద ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆరుపులు, కేకలు తోపులాటల మధ్య చెరువు కట్ట యుద్ధ వాతావరణం ఏర్పడింది. చేపల లోడు ను వెళ్లనీయకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులను నివారించేందుకు నిర్వహకులు పెద్ద ఎత్తున జనసమీకరణ చేశారు. దీంతో చెరువు కట్ట వద్ద ఏం జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం చెరువు లో చేపల వేట చేపట్టినప్పటీ నుంచి ప్రతీ రోజు వివాదాలు జరుగుతున్నాయి. గ్రామంలో అందరికి విక్రయించటం లేదనే ఆరోపణలతో చెరువు వద్ద లూఠీలకు పాల్పడ్డారు. టిప్పర్ల ను అడ్డగించి చేపలు ఎత్తుకెళ్లారు.బుధవారం తెల్లవారు జామున చెరువు కట్ట వద్ద చేపలను విక్రయించాలని గ్రామసులు డిమాండ్ చేశారు. టిప్పరను అడ్డుకోవడంతో సదరు కాంట్రాక్టర్ పెద్ద ఎత్తున జన సమీకరణతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అరుపులు కేకల మధ్య వివాదం తారస్థాయికి చేరింది. పోలీసుల జోక్యంతో టిప్పర్లను పంపించారు. కాగా అక్కడ నుంచి చేపలను డంపింగ్ చేసే ప్రాంతం వద్దకు వెళ్లి విక్రయించాలని కోరారు. కానీ అక్కడ కూడా ఘర్షణలు జరిగాయి. చివరకు గ్రామస్తులు గ్రహించి దాదాపు ఒక టన్ను చాపలను ఎత్తుకెళ్లారు. దీంతో చెరువు మాదాలను చెరువు వద్ద ప్రైవేట్ సైన్యమును భారీగా దింపారు. అధికారులు స్పందించకుంటే చెరువు పై తీవ్రస్థాయిలో గొడవలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన మహీంద్ర స్త్రీ సాధికారతా శిక్షణా తరగతులు




**ఖమ్మం సూర్య బ్యూరో** స్త్రీ సాధికారతే సమాజ సాధికారత అని యస్.బి.ఐ.టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. స్థానిక యస్.బి.ఐ.టి., ఇంజనీరింగ్ కళాశాలలో 5 రోజుల స్త్రీ సాధికారత శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ స్త్రీలు అన్ని రంగాలలో నిష్ణాతులు కావాలని తద్వారా దేశ ప్రగతిలో తమ వంతు కృషి చేయాలని కోరారు.టాస్క్ మరియు మహీంద్ర సంయుక్తంగా నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తమ విద్యార్థినులు ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నారని, వివిధ అంశాలలో శిక్షణను పొంది ఒక ఖచ్చితమైన లక్ష్యం పట్ల తమ ఆలోచనలను ఎలా కేంద్రీకరించాలో తెలుసుకున్నారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశలో ఉండగానే భవిష్యత్తు పట్ల ఒక అవగాహన కలిగి ఉండాలని వారు కోరారు.
నాంధీ ఫౌండేషన్, టాస్క్ మరియు మహీంద్ర కలసి నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్, మనీ మేనేజ్మెంట్, కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ వంటి వివిధ అంశాలలో శిక్షణను ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్కుమార్ తెలిపారు. మహీంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ గా పిలిచే ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ బూరుగు రమేష్ పాల్గొని విద్యార్థినులకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు సర్టిఫికేట్స్ మరియు ప్రతిభ కనబరచిన విద్యార్థునులకు మెమెంటో అందించారు. అనంతరం ట్రైనర్ ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించిన భక్తులు

### మంగాపురం నుంచి పెనుగ్రంచిప్రోలు కు పాదయాత్ర

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. మండలం లోని మంగాపురం తండా లో 41 రోజుల పాటు ఎంతో నిష్టతో భక్తిశద్ధలతో దీక్షను పూర్తి చేశారు.ఏపీలోని పెనుగ్రంచిప్రోలు లో ఇరుముడి చెల్లించేందుకు ఇరుముడి కార్యక్రమం ను అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆటా, పాటలతో సందడి చేశారు. గురుస్వాములు నెహ్రు,గిరి ల ఆధ్వర్యంలో ఇరుముడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం మంగాపురం నుంచి శ్రీ లక్ష్మితిరుపతమ్మ తల్లి దేవస్థానం పెనుగ్రంచిప్రోలు వరకు పాదయాత్ర కు వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు గోపి,రాజా, ఉపేందర్,అర్జున్, రాజశేఖర్, వెంకటస్వామి,రఘు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ తనిఖీ



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలో ఉన్న రికార్డ్స్ రూమ్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి తోరలో జరగబోవు గ్రాడ్యువేషన్ (ఎం ఎల్ సి)ఓట్లు నమోదు ప్రక్రియపై వివరాలు ఆడిగితేలుసుకున్నారు.పది,ఇంటర్,డిగ్రీ పూర్తి చేసిన వారి ఓటర్ కోసం ఆన్లైన్ నమోదు చేసుకున్నవారు నుండి ఓటు రాలేదని ఫిర్యాదులు రావద్దని,మిస్సింగ్ సర్వే నెంబర్ పై దరఖాస్తులు చేసుకున్నవారు దరఖాస్తులను తోరగా పరిశీలించి నివేదికలు పంపాలని తెలిపారు.ఈ సమావేశంలో తహశీల్దార్ తఫజుల్ హుస్సేన్,ఆర్ఐ అశోక్ కుమార్,వెంకటకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**కారేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఫిబ్రవరి 21 కారేపల్లి మండలం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, ఖమ్మం బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఉసరికాయలపల్లి గ్రామం సింగరేణిమండలం లో ఉచిత సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 60 స%శ%.ల వయస్సు పైబడిన స్త్రీ పురుషులకు వైద్యాధికారులు హరినాథబాబు, నరసింహారావు, నర్సు సింధుప్రియ తో కూడిన వైద్య బృందం వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీచేశారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఆర్. రవీందర్ రావు, కార్యదర్శి శ్రీ గుడిమళ్ళ సూర్యప్రకాశరావు, రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సాధినేని జనార్ధనరావు, ఎన్. శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్లు జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఈ సేవా కార్యక్రమములో పాల్గొని తమవంతు పూర్తి నిర్వహణా సహాయ సహకారాలు అందించారు



# రాజకీయా పార్టీలకు అతీతంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు

-శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే
-మండల అభివృద్ధే నా ధ్యేయం
-అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ







**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – రాజకీయ పార్టీలకు అతీతంగా భక్తి భావన కలిగిన వారు మాత్రమే ఉత్సవ కమిటీ సభ్యులుగా ఉంటారని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని బుధవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పూర్ణకుంభం, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు స్వామివారి శేష వస్త్రాలను ఆలయ మేనేజర్ కప్పి సత్కరించారు. ఎమ్మెల్యేను ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, శివాలయ శివరాత్రి ఉత్సవాలు సంబంధించిన ఉత్సవ కమిటీ ఏర్పాటుకు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు, గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ గురించి కొన్ని సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనకు అనుగుణంగా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తామని, ఉత్సవ కమిటీలో అన్ని వర్గాలకు సంబంధించిన భక్తులు అనుభవజ్ఞులు మాత్రమే సభ్యులగా నియమిస్తామని తెలిపారు. శివరాత్రి జాతర, బాలాజీ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులతో పాటు గ్రామస్తులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో.అన్నపురెడ్డిపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానని, కుమ్మరి గుంట (బతుకమ్మ చెరువు) మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు, పెంట్లం నుండి వెంకటాపురం క్రాస్ రోడ్ వరకు నాలుగు లైన్ రోడ్లు, అన్నపురెడ్డిపల్లి నుండి పెనగడప క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్, మండల వైద్యశాల ఏర్పాటుకు ప్రతిపాదన చేశామన్నారు.అన్ని వర్గాల సహాయ సహకారాలుంటే హరిహర క్షేత్రాన్ని పర్యటిక కేంద్రం చేయడమే మనందరి లక్ష్మన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది, పలు

# ఘనంగా సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):ఎందరో మహానీయులు జన్మించినగడ్డ మన భారతదేశం అని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు ఐటిడిఏ ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్, ఆర్డీవో మంగీలాల్, బంజారా కమిటీ సభ్యులతో కలసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవా లాల్ మహారాజ్ ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని ఆయన సూచించారు.అనంతరం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజు లంబాడీ లు ఆరాధ్య దైవముగా భావిస్తారని తెలిపారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత అవుతుందని సంతు సేవాలాల్ సూచించేవారని,ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్ల జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతి వేడుకలు లంబాడీలు ఘనంగా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంత్ సేవాలాల్ జయంతి ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి సంతు సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాలకు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశారని,తల్లిదండ్రులను పూజించడం, సేవ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించేవారని, నాయక్ కారో భారీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో సఫలీకృతులయ్యాడని, వక్రమార్గంలో పయనించే వారికి సంస్కరించి సన్మార్గంలో నడిచేలా చేశాడని,మనుషుల మధ్య పరస్పరం స్నేహభావం ఉండాలని బోధించాడని, ఆయన పేర్కొన్నారు.అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను భద్రాచల ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు తో కలసి తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ,ఏటీడీఓ నర్సింగరావు, సీఐ వెంకటేశ్వరరాజు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్. వెంకటేశ్వర్లు,(ఎల్ వి) బి. బన్సీలాల్, బి. హరిచంద్ర నాయక్, , బి.శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో ముగ్గురుకి జన్మనిచ్చిన కళ్యాణి

- ప్రభుత్వ వైద్యశాలలోనే నార్మల్ డెలివరీలకు అవకాశం
- ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నాం
- డాక్టర్ దుర్గా భవాని



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ వైద్యశాల్లోనే నార్మల్ డెలివరీలకు అవకాశం ఉంటుందని, ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నాం అని ఆపరేషన్ సౌకర్యం సైతం ప్రభుత్వ హాస్పిటల్లో అందుబాటులో ఉందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గా భవాని తెలిపారు. పినపాక మండలం సీతంపేట గ్రామంలో కళ్యాణి అనే మహిళ ఒకే కాన్పులో ఇద్దరు బాబులు, ఒక పాపకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. పోస్ట్ నేటల్ చెక్ లో భాగంగా బుధవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గా భవాని వారి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లుగా వైద్యురాలు తెలియజేశారు. వారికి తీసుకోవలసిన ఆహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అని బిడ్డకు తొలి పోషణ, తొలి రక్షణ ఇచ్చేది ఇవేనని బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి పాలు ఇవ్వడం శ్రేయస్కరం అని సూచించారు. అనేక వ్యాధికారకాలను సమర్థంగా ఎదుర్కోవడంలో దోహదపడే యాంటీబాడీలు, పోషకాలు తల్లిపాలలో ఉంటాయని, బిడ్డకు పాలివ్వడం కేవలం శిశువుకే కాదు తల్లి ఆరోగ్యానికీ ఎంతో మంచిదన్నారు. పాలిచ్చే తల్లులు తీసుకునే ఆహారం విషయంలో కాస్త జాగ్రత్త వహించడం తప్పనిసరని తల్లి తీసుకునే ఆహార ప్రభావం బిడ్డ మీద తప్పకుండా ఉంటుందన్నారు. తల్లీ, బిడ్డా ఇద్దరూ ఆరోగ్యంగా ఉండడానికి తల్లి సరైన ఆహారం తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మజ, ఏఎన్ఎం శ్రీకళ, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ



బూర్గంపాడు,సూర్య(మేజర్న్యూస్) – మండలపరిధిలోని సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థినులు ఎస్ కె. అఫిఫా, పీవీఎస్.ఉజ్జయిని, టి.భవ్య, బి.హర్షిత, వి.సాయి సంతోషి, బి.భవ్య, ఎం.సాత్విక, బి.సాయినాథ్ మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్లో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి అత్యంత ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ బుధవారం తెలిపారు. దాదాపు 20వేల మందికి పైగా పోటీలో పాల్గొనగా బ్రిలియంట్ నుంచి రాష్ట్రస్థాయిలో ప్రథమ, నాలుగు, ఐదవ స్థానాలు కైవసం చేసుకుని బ్రిలియంట్ కీర్తిపతాకాన్ని రాష్ట్రస్థాయిలో ప్రముఖ విద్యాసంస్థల్లో బ్రిలియంట్ ను నిలిపి హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు అందుకోవడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి ఒలంపియాడ్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను సారపాక ప్రధాన సెంటర్ నుంచి మేళతాళాలతో పాఠశాల వరకు ఘనంగా పూలుచల్లుతూ ఊరేగింపు నిర్వహించి వారి ప్రతిభను అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజమైన దమ్మున్న చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**-చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి దంపతులను సన్మానించిన కౌన్సిలర్లు**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీ మున్సిపల్ చైర్ పర్సన్ గా అవిశ్వాసంలో నెగ్గి మొదటిసారి మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని మున్సిపల్ కార్యాలయం చైర్పర్సన్ ఛాంబర్ లో కౌన్సిలర్లు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించి కేకు కటింగ్ చేసారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ న్యాయం వైపు కౌన్సిలర్లు నిలబడ్డారని దాని ఫలితంగానే అవిశ్వాసంలో నెగ్గి మరల చైర్పర్సన్ గా కార్యాలయానికి రావడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి కౌన్సిలర్, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ అధికారం, డబ్బు ఉంటే చాలు అనే అహంకారం తో ఏదైనా చేయవచ్చని అనుకున్న వారికి తగిన గుణపాఠం ఈ అవిశ్వాస తీర్మానం అని, మంచి చేసిన వారికి దేవుడు ఎప్పుడు మంచి చేస్తాడన్నారు. ప్రజల అవసరాలను తీరుస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీ నీ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న చైర్పర్సన్ కి అండగా ప్రజలచే ఎన్నుకోబడ్డ కౌన్సిలర్ గా మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, దీనివల్ల వార్డులలో తమ గౌరవం రెట్టింపు అయిందని తెలిపారు. డబ్బు ఈరోజు ఉంటుంది కానీ విలువలు అనేవి జీవితంలో ముఖ్యమని కొత్తగూడెం మున్సిపాలిటీకి ఎన్నో అవార్డులు తీసుకొచ్చిన ఘనత ఒక చైర్ పర్సన్ గా కాపు సీతాలక్ష్మికి మాత్రమే ఉందని అటువంటి వారి నాయకత్వంలో తాము ఉండడం వారికి మద్దతుగా నిలవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. అనంతరం కాపు సీతాలక్ష్మి దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్న కమిటీ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితులకి ఆర్థిక సహాయం



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధి లోని మొగల్లపల్లి చింతకుంట గ్రామానికి చెందిన మచ్చ నర్సింహారావు, రోజు వారి కూలీ పనిచేస్తూ భార్య, ఇద్దరు పిల్లలు పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడ . కుటుంబ యజమాని నరసింహారావుకు గత కొంతకాలంగా కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా డయాలసిస్ చేస్తున్న పరిస్థితి. ప్రతీరోజూ మందులు వాడాల్సి రావడం, మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులు తిరగడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మీకోసం మేమున్నాం టీం ద్వారా ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన రూ 10వేలను బుధవారం మీ కోసం మేమున్నాం కార్యాలయంలో, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతుకు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మీకోసం మేమున్నాం సహాయక కమిటీ చేస్తున్న ఆర్థిక సహాయాన్ని కొనియాడారు. లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడంలో దాతలు ఇంకా చాలామంది ఈ సేవ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్, అక్కినేని నెహ్రూ, కవ్వాల రాము, దొడ్డ ప్రభుదాస్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్ స్కీం నమ్మి యువత మోస పో వద్దు

**- యువతను మోసం చేయడానికి చూస్తున్న బిజెపి.**

**- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అరుణ్ కుమార్**



భద్రాచలం,సూర్య (మేజర్న్యూస్) – అగ్నిపథ్ స్కీము ద్వారా యువతను బిజెపి మోసం చేయడానికి చూస్తుందని యువత ఎవరు ఆ పథకాన్ని నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ యువజన నాయకులు చింతిరాల అరుణ్ కుమార్ అన్నారు. సైన్యంలో దేశ సేవ కోసం ప్రాణాలైనా ఇస్తాము, దేశం సరిహద్దులో కొట్లాడుతాము, పెద్దయ్యాక సైనికుడిని అవుతానని కలలుగనే యువత ఆశలపై నీళ్ళు చల్లింది బీజేపీ ప్రభుత్వంఅని ఆరోపించారు. అగ్నిపథ్ స్కీం ద్వారా 16 నుండి 21 సంవత్సరాల వయసులోపు వారిని సైనికులుగా తీసుకొని, కేవలం నాలుగు సంవత్సరాల కాంట్రాక్ట్ తర్వాత, దేశానికి సేవ చేసిన యువతకు ఎటువంటి హామీ లేకుండా బయటికి పంపిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైనికులుగా చేరి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరే అవకాశం ఉండేది. రిటైర్ అయిన తర్వాత వారికి పెన్షన్లు ఇతర ప్రయోజనాలు ఉండేవి. కానీ ఈ అగ్నిపథ్ స్కీం ద్వారా సైనికులకుఏ ప్రయోజనాలు లేకుండాబిజెపి చేసిందని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ స్కీంను రద్దుచేసి పాత పద్ధతిని అమలు చేసి యువతకు అన్ని ప్రయోజనాలు కల్పిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కనుక యువత ఆలోచన చేసి ఇలాంటి తప్పుడు నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోలీస్ శాఖ ఆదివాసీలకు అన్ని వేళలా అండగా ఉంటుంది

**-సంఘ విద్రోహక శక్తులు మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దు**

**- సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్**



చర్ల, సూర్య (మేజర్న్యూస్)–ఆదివాసీలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగానే ఉంటుందని భద్రాచలం ఏఎస్పి పరితోజ్ పంకజ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామమైన కిష్టారంపాడును సందర్శించిన ఆయన గ్రామస్తులకు అవసరమైన దుప్పట్లు, నిత్యవసరాలు వంటసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్ల సీఐ రాజువర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ శాఖ అన్ని వేళలా ఆదివాసీలకు అండగా ఉంటుందని ఆదివాసీ గ్రామాలలో విద్య,వైద్యంతో పాటు మౌలిక సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఆదివాసీలను సంఘవిద్రోహక శక్తులైన మావోయిస్టులు వారి స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొంటూ సంఘవిద్రోహశక్తులకు ఎవరూ సహకరించవద్దని సూచించారు. మావోయిస్టులకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎవరైనా సహకరించినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ భాషా దినోత్సవం



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెపుతూ కవుల వేషధారణలు, ఫ్యాన్సీ డ్రస్సులు, ఆటలు పాటలతో విద్యార్థులు అలరించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(బిఎస్ జిఎఫ్)రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, బిఎస్ జిఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, టీచర్లు శౌరిఇన్నయ్య, షాజియా తబ సుమ్, భవిత ప్రత్యేక అవసరాల విద్యార్థులకేంద్రం టీచర్ జానకి, పేరెంట్స్ టీచర్ కళ్యాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యత అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ అధినేత్రి ఆశీర్వాదంతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ రేణుక చౌదరిని బుధవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రేణుక చౌదరిని మళ్ళీ రాజ్యసభకు ఎంపిక చేయడం పట్ల సోనియా గాంధీకి, కాంగ్రెస్ అధిష్ఠానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల.రంగారావు, టి పి సి సి మైనారిటీ ఉపాధ్యక్షులు నయీమ్ ఖురేషి, ఐఎన్ టి యూ సి రాష్ట్రనాయకులు జలీల్, సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరి దయాకర్,దయానంద్,పఠాన్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ లింకులు ఓపెన్ చేయకండి – ఏఈ కావ్య



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – గృహ జ్యోతి పథకం, ఉచిత విద్యుత్ అమలులో భాగంగా మీ మొబైల్ ఫోన్లోకి వచ్చే ఫేక్ లింకులను ఓపెన్ చేయకూడదని విద్యుత్ శాఖ ఏఈ కావ్య సూచించారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం సబ్స్టేషన్ లో ఆమె మాట్లాడారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు సైతం చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ శాఖ నుంచి ఎటువంటి మెసేజ్ లు రావని తెలియజేశారు. ఏదైనా అనుమానాలు ఉంటే విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. అనవసరమైన లింకులను నొక్కి సైబర్ నేరగాల వలలో చిక్కవొద్దన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తను గుర్తుంచుకునే పార్టీ, కాంగ్రెస్ పార్టీ

**– కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం**

పినపాక, సూర్య(మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్త ను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు.



బుధవారం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ టికెట్ రేణుకా చౌదరికి, అనిల్ కుమార్ యాదవ్‌కి ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మోసం చేయదన్నారు. కానీ పార్టీలు మారిన వారికి పదవులు ఇవ్వటం జరగదని తెలిపారు. రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికైన రేణుకా చౌదరికి, అనిల్ కుమార్ యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగనంలో ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ 'కాన్ఫరెన్స్ 'పోస్టర్‌ను బుధవారం (ఐఏఎల్)బాద్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ ఉదయభాస్కర్ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 24 న సెమినార్ జరుగుతుందని, ఈ సెమినార్‌కు చీఫ్ గెస్ట్ గా బి. చంద్రకుమార్ రిటైర్డ్ జస్టిస్ హైకోర్టు, గెస్ట్ అఫ్ హానర్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవ రావు హాజరైవుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాధవరావు, వి. వి. సుధాకర్ రావు, జి.వి. హరిప్రసాద్, దుంద్ర రమేష్, మనుబోతుల సత్యనారాయణ, వి.కోటంరాజు, కిలారు పురుషోత్తమ్, మెండు రాజమల్లు, ఆర్. రామరావు, అరికల రవికుమార్,బండ్ల రాజశేఖర్, ఎల్.వి.దుర్గారావు, కే. నాగేశ్వరావు, తెల్లబోయిన రమేష్, ఎస్. రవికుమార్, కుమార్, విజయ్, బోడ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంజన్‌స్వామి

**– శుభాకాంక్షలు తెలిపిన 23వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శేషు అంజన్‌స్వామిని 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమీషనర్‌కి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులలో అభివృద్ధి పనులు, మౌలిక, సంక్షేమ సౌకర్యాల కల్పనతోపాటు కొత్తగూడెం మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి కోసం పరుస్తూ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దాలని కమీషనర్‌ని కోరారు.



# వసతి గృహాలకు వంట సామగ్రి సరఫరా కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**– ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, వసతిగృహాలకు కావాల్సిన వంట సామాగ్రి, ఇతర వస్తువులు సరఫరా చేయుటకు పాన్ కార్డు, టిన్ కార్డ్, బ్యాంక్ ఖాతా కలిగిన అర్హులైన ఏజెన్సీల నుండి దరఖాస్తు లు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తిగల ఏజెన్సీల యజమానులు, ఉపసంచాలకులు( గి.సం.) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి ఈ నెల 22 నుండి 27 వ తేదీ 3–00 గంటల వరకు( అన్ని పని దినాలలో) దీనికి సంబంధించిన షెడ్యూల్ పొందవచ్చని, షెడ్యూల్ ధర 3,000/–ఉప సంచాలకులు (గి.సం.) ఐటీడీఏ భద్రాచలం గారి పేరున ఎస్బిఐ భద్రాచలం లో చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందాలని, ధరావత్ సొమ్ము రూ 1,లక్ష డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో షెడ్యూల్ తో పాటుగా సమర్పించాలని అన్నారు. పూర్తిచేసిన షెడ్యూల్ స్వీకరించడానికి ఆఖరి తేదీ ఈ నెల 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఉపసంచాలకులు( గి. సం.) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నందుగల బాక్సులో వేయాలని, ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ భద్రాచలం హాజరైన దరఖాస్తుదారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, సంబంధించిన యజమానులు శాంపిల్స్ తీసుకొని రావాలని ఆదేశించారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**–భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– మద్యం సేవించి వాహనాలు నడప రాదని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు. పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వాహనదారులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులకు నిర్వహించిన సదస్సులో ఎస్సై ప్రసంగించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని వాహనంకు సంబంధించిన పత్రాల అనుమతిని రద్దు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు..

ప్రతిరోజు భద్రాచల పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే ఎవరిని క్షమించేది లేదని ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని ఆయన పేర్కొన్నారు.భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తుల పై స్పెషల్ డ్రైవ్. నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 30 మంది వాహనదారులకు బుధవారం స్థానిక భద్రాచలం ట్రాఫిక్ పోలీస్టేషన్ లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. తల్లిదండ్రులకు పిల్లల పట్ల బాధ్యత ఉండాలని సూచించారు. మద్య%శీ% సేవించి వాహనాల తో రోడ్డు ఎక్కే ముందు వాహనదారులు వారి కుటుంబసభ్యుల గురించి ఒక్కసారి ఆలోచించాలని ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే తన కుటుంబ యజమాని కోల్పోవడంతో తన భార్య పిల్లలు అనాధలుగా మిగిలిపోతారని ఆయన సూచించారు. కనుక ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆయన కౌన్సెలింగ్ ద్వారా వాహనదారులకు తెలిపారు. ప్రధమ తప్పు కింద ఈసారి అవకాశం ఇస్తున్నట్లు మళ్లీ ఇదే విధంగా తాగి వాహనాలు నడిపి దొరికినట్లు అయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్ళే భక్తులకు ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అల్పహారం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆర్టీసీ బస్టాండ్‌లో సమ్మక్క సారలమ్మ జాతరలో వెళ్లే భక్తులకు చుంచుపల్లి ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు వారణాసి సురేష్ సమక్షంలో నిర్వహించిన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఆర్టీసీ మేనేజర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటేశ్వరబాబు, చెరుకు శీను, తమ్మిశెట్టి మహేష్, తమ్మిశెట్టి విజయ, మనకు వీరభద్రం, గరిణే వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, తేల్లాకుల నవీన్, గుడాల అచ్యుతం, దొంతుల వెంకన్న, అవినాష్, బండి సత్యనారాయణ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ కి స్వాగత అభినందనలు

**-మున్సిపాలిటీని అభివృద్ధిలో అందరము కలిసి నడిపిద్దాం**

**- కమిషనర్ శేషాంజన్ స్వామి**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– అవిశ్వాసంలో నెగ్గి మొదటిసారి కార్యాలయానికి వచ్చిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్,సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరం కలిసి కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని, ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రగతిని సాధిద్దామన్నారు.అవిశ్వాసంలో నెగ్గి చైర్ పర్సన్ గా కాపు సీతాలక్ష్మి రావడంతో సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారని వారి మంచితనం వారు చేసిన అభివృద్ధి కళ్ళకు కనిపిస్తుందన్నారు. ఇంకా అనేక అవార్డులు కొత్తగూడెం మున్సిపాలిటీకి తీసుకురావాలని ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య హెచ్చరించారు. బుధవారం ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ పినపాక మండలం జానంపేట లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తోలకాలు చేపడుతున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి తాహాశీల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులతో ఇసుక తోలకాలు చేపట్టి తమకు సహకరించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్ రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు చేపడుతున్నట్లుగా తెలియజేశారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు రెండవసారి దొరికితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.



# సల్లంగా సూడు తల్లి

**-సమ్మక్క సారలమ్మ ల దర్శనానికి భక్తుల పయనం**
**-కుటుంబ సమేతంగా మేడారం కి వెళ్తున్న ప్రజలు**
**-జనాలతో కిక్కిరిసిన కొత్తగూడెం ఆర్టీసీ ప్రాంగణం**
**-కన్నుల పండుగగా జరుగనున్న మేడారం జాతర**













కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- రెండేళ్ల కొకమారు జరిగే దక్షిణ భారత కుంభమేళాగా పెరుగడించిన మేడారం సమ్మక్క, సారలమ్మ లను దర్శించుకునెందుకు మెడారానికి భక్తులు భారీగా తరలివెళుతున్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవాలైన వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునెందుకు పిల్లా పాపలతో కుటుంబసభ్యులంతా పయణమవుతున్నారు. కొత్తగూడెం నుండి వెళ్లే భక్తులతో ఆర్టీసీ ప్రాంగణం కోలాహలంగా మారింది. కొత్తగూడెం నుండి మేడారం వెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు ఆర్టీసీ అధికారులు.బుధవారం నుంచి నాలుగు రోజులపాటు సాగే ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.మంగళవారం సాయంత్రం సమ్మక్క కుమారుడైన జంపన్నను కన్నెపల్లి నుంచి ఆదివాసీ నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య గిరిజన పూజారులు గద్దెలపైకి తీసుకొచ్చారు. పగిడిద్దరాజు, సారలమ్మ, గోవిందరాజులను గద్దెలపై ప్రతిష్ఠించడం జాతరలో తొలి కీలక ఘట్టం. అందులో భాగంగా బుధవారం ఉదయం ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గుడి నుంచి సారలమ్మ భర్త గోవిందరాజును పూజారులు గద్దెల వద్దకు తీసుకొచ్చారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకొచ్చే ఘట్టం ఎంతో కోలాహలంగా జరుగుతుంది. సాయంత్రం అమ్మవారిని పూజారులు ఊరేగింపుగా గద్దెల వద్దకు తీసుకొస్తారు. రెండో రోజు నేడు సమీపంలోని చిలకలగుట్టపై ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు పూర్తిచేశాక, ఊరేగింపుగా గద్దెల వద్దకు తీసుకొచ్చి సమ్మక్కను ప్రతిష్ఠిస్తారు. రేపు జాతర కాగా, శనివారం దేవతల వన ప్రవేశంతో మేడారం జాతరకు ముగింపు పలుకనున్నారు. ఈ అద్భుత ఘట్టాలను తిలకించి అమ్మ వార్లకు ముక్కలు చెల్లించుకునేందుకు రెండేళ్ల కు ఒకమారు వచ్చే ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు మేడారానికి భక్తులు బస్సుల్లో, కార్లలో, ట్రాక్టర్, పలు వాహనాల్లో భారీగా తరలివెళు తున్నారు.

**-కన్నుల పండుగగా మేడారం జాతర ..**

4 రోజులపాటు జరుగనున్న మేడారం జాతరలో మంచినీటి వసతి, భోజనాలు, స్నానాల కోసం ప్రత్యేక ఏర్పాట్లను తెలంగాణ ప్రభుత్వం పూర్తి. చేసింది. వీవీఐపీలు వచ్చినా భక్తులుకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వారిని ప్రత్యేకంగా వనదేవతల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులు వీవీఐపీల రాకతో ఇబ్బంది పడకూడదని భావించి ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా అన్ని ఏర్పాట్లు చేసింది. మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ 110 కోట్లను కేటాయించింది. లక్షలాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం కిక్కిరిసిపోనుంది. సమ్మక- సారలమ్మలను దర్శించుకునే భక్తులు వనదేవతలకు మొక్కుగా వారి బరువుకు సమానంగా బంగారం (బెల్లం) సమర్పించుకుంటారు. మేడారం జాతరలో బెల్లమే ప్రసాదం. కోటి మంది వరకు వచ్చే జాతర ప్రాంతం దుమ్ముధూళితో నిండిపోతుంది. ఆరోగ్య సమస్యలు, శ్వాసకోశ సమస్యలు తలెత్తి కుండా బెల్లం భేషుగ్గా పనిచేస్తుంది. అందుకే ఇక్కడ బెల్లాన్ని ప్రసాదంగా పెట్టారని గిరిజనులు చెబుతుంటారు. మేడారం జాతర ఆదివాసీలదే. వీరంతా పేదలే కాబట్టి ఇక్కడ కానుకల మొక్కుల సంప్రదాయం లేదు. ఇది అచ్చమైన గిరిజన జాతర. మద్యం, మాంసం ఈ జాతరలో మమేకం. కోడి, గొర్రె, మేకతో మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. 4 రోజులపాటు భక్తి శ్రద్ధలతో అమ్మవారి కి మొక్కులు చెల్లించి అక్కడే ఉండి తిని, నిద్రచేసి తిరికి వారి గమ్యస్థానాలకు చేరుకుంటారు.

## నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించం

**- సకాలంలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు**
**- రామవరంలో రోడ్డు నిర్మాణపనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని కొత్తగూడెం శానససభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో రామవరం ఏరియా 7, 10 వార్డుల్లో రూ 1 కోటి డిఎంఎఫ్ నిధులతో నిర్మించనున్న ప్రధాన రహదారుల నిర్మాణం పనులకు బుధవారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో కూనంనేని మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న నిర్మాణపనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నిర్మాణపనులపై ద్రుష్టి సారించి లోపాలుంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ సాహితి, పదో వార్డు వార్డు కౌన్సిల మునిగడప పద్మ, ఏడో వార్డు కౌన్సిలర్ పులి గీత, 8, 11వ వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, స్థానికులు మునిగడప వెంకటేశ్వర్లు, వంగ వెంకట్, పెయ్యల రంగారావు, ఎస్ కె ఫహీమ్, ఖయూమ్, గోపాల్, జి శ్రీనివాస్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలు నిర్వహాణకు సర్వం సిద్ధం

**-ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు పరీక్షలు**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ఐడిఓసి కార్యాలయంలో మినీ సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. మొదటి సంవత్సరం 10200 మంది, 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరిక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్స్ లో ప్రశ్న పత్రాలను బద్రపరచనున్నట్లు చెప్పారు. 36 మంది ఛీఫ్ సూపరిన్టెండ్లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లుకు విధులు కేటాయించినట్లు చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బందికి డ్యూటీ జారీ చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని చెప్పారు. సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లుపై చెక్ లిస్టు తయారు చేయాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర వైద్యసేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని, ఇతర డిపోల నుండి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లుకు లేఖలు వ్రాయాలని చెప్పారు. విద్యార్థులు బయాందోళనలకు గురికాకుండా, ధైర్యంగా పరీక్షలు వ్రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వొద్దని చెప్పారు. పరీక్షలకు కొద్దిరోజుల సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. నూరుశాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు కేటాయించిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని ఆర్ ఐఓ సులోచనారాణికి సూచించారు. పాసులు లేని వ్యక్తులను ఎట్టిపరిస్థిల్లో కేంద్రాల్లోకి అనుమతించొద్దని చెప్పారు. విద్యార్థులు కానీ, విధులు నిర్వహించే సిబ్బంది కానీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిశిత పరిశీలన తదుపరి పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని నిబంధన అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. విద్యార్థులు పరీక్షల గురించిన సందేహాలు నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ను బి. బిక్షం, జూనియర్ అసిస్టెంట్ - 9704661714, ఇ. శివకుమార్ జూనియర్ అసిస్టెంట్ 9346913069 లను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశామని విద్యార్థులు ఈ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించి పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేసుకోగలరని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఎల్ పి ఓ రాజీవ్ కుమార్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డీఈఓ వెంకటేశ్వరా చారి, విద్యుత్ శాఖ అధికారులు వెంకటరత్నం, ప్రభాకర్ రావు, కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ విజయబాబు మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెంశేషు, మున్సిపల్ కమిషనర్ పాల్వంచ కే మురళి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డదారిలో పదోన్నతి..!




- సబ్ స్టాప్ టూ సీఈఓగా
- అంతా అక్రమమేనంటున్న మాజీ సీఈఓ చారి

**కల్లూరు(ఫిబ్రవరి20) సూర్య న్యూస్:** తప్పు చేసిన వాడు దానిని కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పు చేస్తారనేది జగమెరిగిన సత్యం. పరిస్థితులను బట్టి చేస్తూనే ఉంటాడు. చివరకు తాను దొరికిపోయేంతవరకు అప్పటివరకు తనకు మించిన వాడు లేడని, తాను చెప్పినదే శాసనం అని ధీమాలో ఉంటాడు. ధీమా కాస్త దిగజారితే చేసిన తప్పులు బయటపడే కొద్ది అసలు బాగోతం బయటకు వస్తుంది. ప్రస్తుతం కల్లూరు సొసైటీ లో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. అదే కార్యాలయంలో సీఈవోగా పనిచేసి ఉద్యోగ పదవి విరమణ పొందిన యం.వి.ఆర్.బి చారి చెప్పిన మాటల్లోని వెలుగు చూసిన అక్రమాలు, రాజకీయ ఒత్తుడులతో పెట్టిన ఇబ్బందులు, అధికారంలోకి రావడానికి ఆడిన ఆటలు చెప్పడం జరిగింది.

## ఓటర్ల మార్పులో కీలకపాత్ర

యల్ యస్ సి యస్ సంఘము ఎన్నికలు జరగడానికి ఆరు నెలలు ముందు నుండే ఓటర్ల లిస్టు మార్చాలని నాపై బలవంతపు ప్రయత్నాలు జరిగాయి. ఓటర్ల లిస్టు మార్చటం ఇష్టం లేక పదవి విరమణకు దగ్గరలో ఉన్నాను నేను చేయనని చెప్పాను. పైగా నాకు కంప్యూటర్ పరిజ్ఞానం అంతగా లేకపోవడంతో సబ్ స్టాఫ్ బి శ్రీనివాసరావుకు ఆ బాధ్యతలు అప్పగించారు. వారికి కావలసిన విధంగా మార్పులు చేర్పులు చేసుకొని సీఈఓ గా నా సంతకం కోసం సుమారు తెల్లవారుజామున 3 గంటల సమయంలో మా ఇంటికి వచ్చారు. సంతకం చేసే నాటికి ఓటర్ లిస్టు సక్రమంగానే ఉంది. ఓటర్ లిస్టు ఖమ్మం డి సి ఓ ఆఫీస్ లో ఇవ్వడానికి నాతో పాటు మాజీ సొసైటీ చైర్మన్ , సబ్ స్టాఫ్ శ్రీనివాసరావు వెళ్లడం జరిగింది. ఓటర్ లిస్ట్ పరిశీలన అధికారిగా ఆడిటర్ వరుణ్ ఉన్నారు. అధికారులకు ఓటర్ల లిస్టు ఇచ్చే సమయంలో నన్ను ఆఫీసులోకి రానివ్వక పోవడంతో అనుమానంతో తర్వాత డిసిఓ ఆఫీస్ లోకి వెళ్లి ఓటర్ లిస్టు పరిశీలించాను. మా సంతకాలు ఉన్న చివరి పేజీ యధాతధంగా ఉంచి వార్డులలో కులాలను మార్చారు. ఎందుకు మార్చారని సబ్ స్టాఫ్ శ్రీనివాసరావు ను ఆడిటర్ వరుణ్ ను అడిగితే సరైన సమాధానం చెప్పలేదు. పైగా కొంతమంది వ్యక్తులతో భయభ్రాంతులకు గురి చేశారు. ఓటర్ లిస్టుల్లో మార్పులు చేర్పులు చేస్తే సొసైటీ సీఈఓ గా బాధ్యతలు అప్పగిస్తామని అందుకు ఆడిటర్ వరుణ్ సహకారం కూడా ఉందని సొసైటీ సిబ్బంది, డైరెక్టర్ల ద్వారా తెలుసుకున్నాను. అనుకున్నట్లే ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వకుండానే సరాసరి సీఈఓ సీట్ లో కూర్చోవడంతో నా అనుమానం నిజమైంది.


L.S.C.S కల్లూరు Ex-CEO M.V.R.B Chary

Retirement Benefits

Rs.4,00,000/-

Rs.6,00,000/-

Rs.10,00,000/-

Amount

ది.19.02.2024

(M V R B Chary)
Ex. CEO
LSCS Kallur

- Copy to Minister, Agriculture & Co-operation, Telangana.
- Copy to Registrar of Co-operative Societies, Hyderabad.
- Copy to District Co-operative Officer, Khammam.

## మాజీ సీఈఓ యం.వి.ఆర్.బి చారి

31 జనవరి 2021న పదవి విరమణ పొందే సమయానికి బి.శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గానే ఉన్నాడు. అప్పటికి ఇంచార్జ్ బాధ్యతలు ఎవరికి అప్పగించలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియమావళి ప్రకారం రిటైర్డ్ అయిన ఉద్యోగి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడానికి 7 నుంచి15 రోజులు గడువు ఉంటుంది. 31 జనవరి 2021న రిటైర్మెంట్ కావడం మరుసటి రోజు ఆదివారం కావడంతో 2 జనవరి 2021 సోమవారం నాడు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని వెళ్లేటప్పటికీ సబ్ స్టాఫ్ గా ఉన్న శ్రీనివాసరావు సీఈఓ సీట్లో కూర్చొని ఉండడంతో కంగుతిన్నాను.నా ఆధీనంలో ఉన్న బీరువా తాళాలు పగలగొట్టారు. ఏం జరిగిందని సొసైటీ డైరెక్టర్లను, సిబ్బందిని ఆరాతీయగా పదవి విరమణ పొందినప్పటికీ సొసైటీ సభ్యులు అభ్యర్థన పై సీఈఓ గా కొంతకాలం కొనసాగాలని కోరారు. మరల సీఈఓ గా కొనసాగితే తనకు అధికారం ఎక్కడ దక్కదోనని ఉద్దేశంతో సబ్ స్టాఫ్ బి శ్రీనివాసరావు నా ఆధీనంలో ఉన్న బీరువాతాళం పగలగొట్టి సంఘం మినిట్స్ పుస్తకాన్ని తీసుకొని తానే సంఘ సీఈవోగా తీర్మానం పుస్తకం నందు రాసుకొని పాలకవర్గ సభ్యులతో అర్ధరాత్రి సమయంలో సొసైటీ డైరెక్టర్ల ఇళ్లకు వెళ్లి సంతకాలు పెట్టించుకున్నాడని తెలిసింది.

## పదవి విరమణ బెనిఫిట్స్ ఇవ్వలేదు



31 జనవరి 2021తో సొసైటీ సీఈవోగా నా పదవి బాధ్యతలు ముగిశాయి. మూడు సంవత్సరాలు దాటిన పదవి విరమణ తో సొసైటీ నుండి రావలసిన బెనిఫిట్స్ సుమారు నాలుగు లక్షల రూపాయలు వస్తాయి. సీఈఓ గా పదవిలో ఉన్నప్పుడు నిర్వహించిన ధాన్యం కొనుగోలు వ్యాపారంలో 2019, 2020, 2021 సంఘమునకు వచ్చిన కమిషన్ లో సొసైటీ సిబ్బందికి రావలసిన కమిషన్ సుమారు 6 లక్షల రూపాయలు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ధాన్యం కొనుగోలు కమిషన్ మొత్తం 10 లక్షల రూపాయల వరకు రావాల్సి ఉన్నది. గతంలో 2020- 21 ఆడిట్ నివేదిక ప్రకారం సొసైటీకి నేను కట్టవలసిన నగదు మినహాయించుకొని నాకు రావలసిన మిగతా డబ్బులు నా కుటుంబ పోషణకు అవసరమైనది కావున ఇప్పించగలరని సీఈవో బి శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## నిజం నిగ్గు తేలాల్సిన ఆడిట్ నివేదికలు

సొసైటీలో పనిచేసే సిబ్బంది హోదా, విధులలో చేరిన వివరాలు, వారు తీసుకునే జీతభత్యాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి జూన్ 30, సెప్టెంబర్ 30, డిసెంబర్ 31, మార్చి 31 తేదీలలో అంతర్గత ఆడిట్ నిర్వహించడం జరుగుతుంది. కల్లూరు సొసైటీలో సీఈఓ నియామకంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సీఈఓ సబ్ స్టాఫ్ గా ఉన్న వ్యక్తి స్టాఫ్ అసిస్టెంట్ గా ఎప్పుడు తీర్మానాలు చేశారు. డి సి ఓ కార్యాలయం నుండి వచ్చిన ఉత్తర్వులు వుంటే సీఈఓ నియామకం జరిగిన ఆడిట్ నివేదికలే నిగ్గు తేలుస్తాయి. ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆరోపణలపై జరిగిన తీరుపై ఆడిట్ నివేదికలపై ఉన్నత అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో కడు నిరుపేదరాలైన వృద్ధురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయట జరిగినది

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మంలోని భక్తపోతన వీధి వాస్తవ్యురాలు వైశ్య కుటుంబానికి చెందిన వేములపల్లి రాజేశ్వరి(65 సంవత్సరాలు) కడు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. ఆమె భర్త కూడ చనిపోయారు. ఆమెకు ఒక కొడుకు( మల్లిఖార్జున్) మరియు కూతురు ( జయలక్ష్మి). వారు ఇద్దరు కూడ మానసిక వికలాంగులు. కావున వారి కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఈ రోజు ది 21-2-2024 న మన లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో రు 10000/-ల విలువ గల మూడు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు మొదలైనవి పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు టి. క్రిష్ణారెడ్డి , కార్యదర్శి వేముల హనుమంతరావు, జోన్ చైర్మన్ డా. హర్షచందర్ రావు మరియు లయన్ సభ్యులు అత్తలూరి గోవర్ధన్,అవోపా క్రిష్ణమూర్తి, మేకా దుర్గా నాగేశ్వరరావు, ఏటుకూరి శ్రీనివాసరావు,సుబ్బారావు, మరియు వేములపల్లి రాజేశ్వరి, జయలక్ష్మి, మల్లిఖార్జున్ ,పి. ఉదయలక్ష్మి హాజరు అయినారు.



అధ్యక్షులు శ్రీ టి.కృష్ణారెడ్డి

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష తెలుగు యొక్క గొప్పతనాన్ని మాతృభాష నేర్చుకోవటం వల్ల కలుగు ప్రయోజనాన్ని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. స్థానిక భాష వారి గుర్తింపులో ముఖ్యమైన భాగం అనీ ఇది తెలుగు భాష కావటం మనకు గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు. మాతృభాషను బాగా నేర్చుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ స్వంత గుర్తింపును పొందవచ్చు అన్నారు . ఇది ప్రపంచంలోని విభిన్న సంస్కృతుల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగిస్తుంది అన్నారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కఠిన పదాల డిక్టేషన్ , మంచి దస్తూరి, చిత్రలేఖనం, మాతృభాష ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన, పద్యాలు రాగ భావ యుక్తంగా ఆలపించడం, తెలుగు వారందరం తెలుగులోనే మాట్లాడదాం, కథ చెప్పటం అనే అంశాలపై ప్రతిభ పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, తెలుగు ఉపాధ్యాయురాలు బోళ్ళా రేణుక, ఉపాధ్యాయులు గోపి, వినీల, కిరణ్, పార్వతి, భీమల్, శ్రీనివాస్, సుజాత , రాధా, త్రివేణి, రాశి , శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ పార్టీల ఐక్యతే మా ధ్యేయం

*మాస్ లైన్ ప్రజా పందా నాయకులు.. కెచ్చెల రంగారెడ్డి. కే.జీ రామచందర్*



**తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్ :** ఈనెల 3, 4,5 ఖమ్మంలో జరుగు సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే.జీ రామచందర్ అన్నారు.మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకట్ నారాయణ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, పిసిసి సిపిఎంఎల్, సిపిఎంఎల్ఆర్ఐ పార్టీలు ఐక్యమై ఒక బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడదానికి స్వాగతిస్తున్నామని. 16 రాష్ట్రాల నుండి 300 మంది పైగా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచల రంగారెడ్డి అన్నారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు రాయల చంద్రశేఖర్. గోకనపల్లి వెంకటేశ్వరరావు. కే రమా. బందెల వెంకయ్య. చిన్న చంద్రన్న. కమ్మ కోమటి నాగేశ్వరరావు. గండమల్ల రామయ్య. ఎస్ ఎల్ పద్మ. కే సూర్యం. రామకృష్ణ. ఎస్ వెంకటేశ్వర్లు. తిమ్మిడి హనుమంతరావు. ఎల్లపల్లి నవీన్. కొత్తపల్లి వెంకట్ రెడ్డి. పి వెంకటస్వామి. బానోతు శంకర్. గోకినపల్లి సరోజినీ. కుంబజాడ భారతమ్మ. పసలాది వెంకన్న. పుసులూరి గిరిబాబు. గొడుగు విజయ్. మండల వెంకటేశ్వర్లు. పోలే పొంగు ఉప్పలయ్య. రాయల చిరంజీవి. ఎన్నబోయిన శ్రీనివాసరావు. మీగడ సత్యం. ఆరంపల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ అధ్యక్షులుగా బానోతు జగన్

**శ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయ నూతన కమిటీ ఎన్నిక**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** వివిఎం బంజర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా భానోతు జగన్, చైర్మన్ గాయారం వెంకటేశ్వరావులు నియమితులైయ్యారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామంలో ఎన్ఎస్పి కాలు వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా గంగదేవి పాడు గ్రామానికి చెందిన బానోతు జగన్, ఉపాధ్యక్షులుగా వేముల వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పర్వతం గంగరాజు, ఉప కార్యదర్శి భాను ప్రకాష్, కోశాధికారిగా యారం రమేష్, గౌరవ అధ్యక్షులుగా ఎలమంచిలి రామచంద్రయ్య లను నియమించినట్లు ఆలయ చైర్మన్ యారం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చనలు నిమిత్తం ఎలమంచిలి రామచంద్రరావు రూ.25వేలు, బాపిరెడ్డి రూ.10,116, చంటి రూ.5,116, చెన్నారావు రూ. 5 వేలు విరాళంగా అందజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు దారా వెంకట కృష్ణారావు గ్రామస్తులు, భక్తులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# మార్గదర్శకుడు సంత్ సేవాలాల్



**సేవాలాల్ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..**

**సింగరేణిలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 21) బంజార జాతి చైతన్యశీలి, మార్గదర్శకుడు సంత్ సేవాలాల్ అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లిలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకను వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈసందర్బంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలకు సంఘ జీవితాన్ని పరిచయం చేశారని, జాతి ఐక్యతకు నిర్విర్యామ కృషి చేశారని కొనియాడారు. అలనాటి పాలకుల నిర్భంధాలపై జాతిని ఐక్యం చేసి పోరాడిన యోధుడన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, సామాజిక స్పూర్తిదాయక ఉద్యమనాయకుడన్నారు. సేవాలాల్ విజ్ఞాన కేంద్రాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేయటం ద్వారా జాతిని విజ్ఞానవంతులను చేయవచ్చాన్నారు.

***బంజార సంప్రదాయాలతో ప్రదర్శన***

కారేపల్లి లో సేవాలాల్ జయంతి సందర్బంగా బంజార మహిళలు సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ జరిగింది. వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బంజరా మహిళలతో కలిసిన నృత్యం చేస్తూ ఉత్సహపరిచారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి సినిమాహాల్ సెంటర్ మీదిగా వైఎస్ఎన్ గార్డెన్‌కు చేరుకుంది. భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాములునాయక్ చేతుల మీదిగా జరిపారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ జయంతి కమిటీ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్, బానోత్ హీరాలాల్, బానోత్ బాలునాయక్, బానోత్ రామ్మూర్తి, గుగులోత్ భీముడు, రమేష్, కేలోత్ రాములు, హేమ్లా, నరేష్, అంగోత్ రవి, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరినందరాజ్, పీసీసీమహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు గుగులోత్ పద్మమంగ్యా, ఆదెర్ల స్రవంతి, బానోత్ కుమార్, తహసీల్దార్ సోమనబోయిన సంపత్‌కుమార్, ఎంపీడీవో జీ.సురేందర్,ఆర్ఐ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క, సారక్కలకు తుమ్మల పూజలు





**ఖమ్మం సూర్య ప్రతినిధి :**రాష్ట్ర వ్యవసాయ, సహకార , మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం దంసలాపురం సమీపంలోని సమ్మక్క సారలక్క గద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఖమ్మం నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించి జెర్సీలను ఆయన ఆవిష్కరించారు. తన క్యాంపు కార్యాలయంలో పలువురిని కలుసుకున్నారు.

# దేశం లో రైతులు పండించే ప్రధాన 23 రకాల పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలి

**-ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై నిర్బంధం ఆపాలి**
**-సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతులు కళ్ళకు నల్ల రిబ్బన్ తో నిరసన.**

**వైరాసూర్యమేజర్ న్యూస్:** దేశంలో రైతులు సాగు చేసే ప్రధాన 23 రకాల పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలి అని, ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై నిర్బంధం ఆపాలి అని సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా నిరసన పిలుపు మేరకు బుధవారం వైరా మండలం గోల్లెన్ పాడ్ గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు కళ్ళకు నల్ల రిబ్బన్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన కు పంజాబ్ హర్యానా నుంచి ఢిల్లీ వైపు వెళ్లే రైతులను సరిహద్దుల్లో నిలువరించి విదేశీ ఉగ్రవాదులు పై ప్రయోగించే ఆధునిక పద్ధతుల్లో దాడులు చేయడం భారత సమాజం ఖండించాలని కోరారు, చర్చలు పేరుతో మూడు రకాల పంటలు, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పంట లకు మాత్రమే ఐదు సంవత్సరాల



అమలు గ్యారంటీ పేరుతో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల ముందు ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు , జిల్లా కమిటీ సభ్యులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, అమరనేని వేణు,అమరనేని సాంబశివరావు,చంద్ర ప్రసాద్, వెంపటి రాజా, కోణిదన ధర్మారావు నల్లమోతు రాజా బాబు,ఆళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజు పోస్ట్ కార్డు ఉద్యమం

**ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలి**
**మద్దతు పలుకుతున్న వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రముఖులు**



**ఖమ్మం టౌన్ సూర్య మేకర్ న్యూస్ :** ఫిబ్రవరి 21 ఖమ్మం నగరం 9వ రోజు తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ కి



భారతరత్న అవార్డు ప్రకటించాలని కొన్ని రోజులుగా ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర తలపెట్టిన పోస్టల్ కార్డు ద్వారా రాష్ట్రపతికి అభ్యర్థన కార్యక్రమానికి మాజీ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్, హాజరై తమవంతు బాధ్యతగా ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని రాష్ట్రపతి కి అభ్యర్థన పోస్ట్ కార్డు పంపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు

# దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులే : ఎమ్మెల్యే రాగమయి



పాఠశాల యాన్యువల్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** దేశ భవిష్యత్తు విద్యార్థిని విద్యార్థులేనని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. పెనుబల్లి మండలం అడవిమల్లెల సాంఘిక గురుకుల పాఠశాల సంవత్సరాంతర వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ హాజరైయ్యారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విజ్ఞానం, మేధస్సు కలిగిన యువతతోనే భావి భారతం ఆధారపడి ఉందని విద్యార్థులు పాఠశాల విద్యా ప్రమాణాలతో ఉన్నత విద్యలు అభ్యసించి దేశ పురోగతికి భాగస్వాములు కావాలని ఆమె కోరారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు,







పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ అధ్యక్షులుగా బానోతు జగన్

**శ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయ నూతన కమిటీ ఎన్నిక**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** వివిఎం బంజర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా భానోతు జగన్, చైర్మన్ గాయారం వెంకటేశ్వరావులు నియమితులైయ్యారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామంలో ఎన్ఎస్పి కాలు వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా గంగదేవి పాడు గ్రామానికి చెందిన బానోతు జగన్, ఉపాధ్యక్షులుగా వేముల వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పర్వతం గంగరాజు, ఉప కార్యదర్శి భాను ప్రకాష్, కోశాధికారిగా యారం రమేష్, గౌరవ అధ్యక్షులుగా ఎలమంచిలి రామచంద్రయ్య లను నియమించినట్లు ఆలయ చైర్మన్ యారం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చనలు నిమిత్తం ఎలమంచిలి రామచంద్రరావు రూ. 25వేలు, బాపిరెడ్డి రూ. 10,116, చంటి రూ. 5,116, చెన్నారావు రూ. 5 వేలు విరాళంగా అందజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు దారా వెంకట కృష్ణారావు గ్రామస్తులు, భక్తులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే దంపతుల చిత్ర పటానికి క్షీరాభిషేకం



రామచంద్రపురంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** రామచంద్రపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగామయి దయానంద్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి గత కాలంలో కాని అభివృద్ధి ఎమ్యాల్యే గా ఎన్నికైన రెండు నెలల వ్యవది లో గ్రామానికి సిసి రోడ్లు మాంజూరు చేయడంతో బుధవారం సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి చొరవ చూపిన ఎమ్యాల్యే రాగమయి దయానంద్ లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పాటానికి పుష్ప, క్షిరాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 21 రఘునాథ పాలెం మండలం ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రఘునాథపాలెం మండలం తహశీల్దారు కార్యాలయం ను అకస్మిక తనిఖీ చేశారు ఈ తనిఖీ లో రికార్డు రూమ్ ను సిబ్బంది హాజరు పట్టికను ఇతర దస్త్రాలు పరిశీలించారు ఈ సందర్భంగా సిబ్బంది అందరితో సమావేశం ను ఏర్పాటు చేసి పెండింగ్ ఫైల్స్ ను క్లియర్ చేయుటకు రోజు వారీ ప్రణాళిక ను సూచించారు ప్రజలకు ఇబ్బంది లేకుండా మీ సేవ సర్టిఫికేట్ లను త్వరితముగా పూర్తి చేయాలని తెలియజేశారు